# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 220 పేజీలు - 6 మంగళవారం 02 జులై 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## మహాలక్ష్మిలకు ఇక స్మార్ట్ కార్డులు...

- ఆధార్ స్థానంలో కొత్త కార్డులు
- సాఫ్ట్‌వేర్ రూప కల్పనలో టిజిఎస్ ఆర్టీసీ
- ప్రతి ఒక్కరూ ఇక ఈ కార్డులు తీసుకోవాల్సిందే
- ఆర్టీసీలో ఇక డిజిటల్ పేమెంట్స్
- త్వరలో అన్ని బస్సు సర్వీస్‌లలో అందుబాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** తెలంగాణలో మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా సర్కారు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. అందుకే దీన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ మరో ఆలోచనకు శ్రీ కారం చుట్టింది.ఉచిత ప్రయాణం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఉచిత ప్రయాణ లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటి వరకు వివిధ వర్గాలకు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకంకు సంబంధించిన స్మార్ట్ కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్‌గా మార్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇకపై అన్ని బస్‌పాస్‌లు కూడా స్మార్ట్‌గా మార్చేయనుంది.**డిజిటల్ పేమెంట్స్ ..** ఉచిత ప్రయాణలబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇవ్వడంతోపాటు చిల్లర సమస్యలను అధిగమించేందుకు డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ అధికారులు ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని బండ్లగూడ డిపోలోని కొన్ని బస్సుల్లో ఈ డిజిటల్ పేమెంట్స్ విధానం విజయవంతంగా అమలవుతోంది. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు వివరాలు 2లో



## గ్రేటర్ హైదరాబాద్ విపత్తుల నిర్వహణకు కొత్త పేరు..

### ఔటర్ వరకూ హైడ్రాకు బాధ్యతలు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగానికి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిర్ణయించారు.అందుకనుగుణంగా వ్యవస్థాగత మార్పులతో పాటు, బాధ్యతల పంపిణీ జరగాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో సోమవారం సాయంత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్‌ఎండీఏ, మూసీ డెవెలప్మెంట్ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భౌగోళిక పరిధిని విస్తరించనున్న దృష్ట్యా విపత్తుల నిర్వహణ విభాగం పరిధిని కూడా ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఇకపై ఈ విభాగాన్ని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) అని పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డీఐజీ స్థాయి అధికారి ఈ విభాగానికి డైరెక్టర్‌గా, ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని సీఎం చెప్పారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, వాటర్ బోర్డు, సిటీ ట్రాఫిక్, వివిధ విభాగాల నుంచి ప్రత్యేక టీమ్‌లను ఈ విభాగంలో నియమించాలని సూచించారు.కేవలం వరదలు, ప్రమాదాలు సంభవించినప్పుడే కాక ఇకపై విపత్తుల నిర్వహణ విభాగం సిటీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా పునర్వవస్థీకరణ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలన్నింటిలో హైడ్రా క్రియాశీలంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దాదాపు రెండు వేల కిలోమీటర్ల జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను పరిరక్షించటం, సిటీలోని నాలాలు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగమే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీంతో పాటు హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, వివరాలు 2లో



## హైకోర్టులో కేసీఆర్‌కు భారీ షాక్..

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వ హాయంలో చోటు చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వ్యవహారం.. రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ క్రమంలో కేసీఆర్‌కు చుక్కెదురైంది. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై ఏర్పాటు చేసిన జస్టిస్ట్ నరసింహారెడ్డి కమిషన్ ను రద్దుచేయాలని కేసీఆర్ పిటీషన్ దాఖలు చేశారు. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోం దంటూ కేసీఆర్ తన పిటీషన్ లో పేర్కొన్నారు.ఈ పిటీషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. ఇటీవల ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించగా.. కేసీఆర్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ ఆధిత్య వాదనలు వినిపించారు. అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే కేసీఆర్ పిటీషన్ ను డిస్మిస్ చేశారు. విద్యుత్ కమిషన్ విచారణను కొనసాగించవచ్చు అంటూ పేర్కొన్నారు. ఫలితంగా- విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై విచారణ కొన సాగడం ఖాయమైంది.ఈ కమిషన్ ఇక కార్యాచరణలోకి దిగడానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్టయింది.

## మోడీ పాలనలో ప్రతిపక్ష నాయకులపై దాడులు : రాహుల్ గాంధీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** తాను ఈడీ నుంచి 55 గంటల విచారణను ఎదుర్కొన్నానని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం ఆయన లోక్ సభలో మాట్లాడుతూ భారతదేశ ఆలోచన, రాజ్యాంగంపై దాడిని అడ్డుకుంటామని తాము రక్షణగా నిలబడతామన్నారు. రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్న వ్యక్తులపై దాడి జరుగుతోందని ఆరోపించారు. మోడీ పాలనలో చాలామంది ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నాయన్నారు. విపక్ష నేతలను వేధించడం సరికాదన్నారు. అధికారం కంటే నిజం గొప్పదనే విషయం తెలుసుకోవాలని సూచించారు.ప్రతిపక్షంలో ఉన్నందుకు తాను సంతోషంగా ఉన్నానని గర్విస్తున్నానని వ్యాఖ్యానించారు. అధికార వికేంద్రీకరణ, సంపద వికేంద్రీకరణ, పేదలు, దళితులు, మైనార్టీలపై దౌర్జన్యాన్ని ప్రతిఘటించిన వారిని అణచివేశారని మండిపడ్డారు. ప్రధాని మోడీ ఆదేశాలతోనే తనను విచారణ సంస్థలు విచారించాయన్నారు. ప్రతి మతం కూడా ధైర్యాన్ని బోధిస్తుందన్నారు.

## తెలంగాణలో మరో 8 మంది ఐపీఎస్ల బదిలీ...




**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** తెలంగాణ రాష్ట్రంలో 8మంది ఐపీఎస్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఐపీఎస్ల బదిలీలు జరగగా.. తాజా మరికొంత మందిని ట్రాన్స్ఫర్ చేశారు. కొత్తగూడెం ఓఎస్డీగా పరితోశ్ పంకజ్, ములుగు ఓఎస్డీగా గీతే మహేశ్ బాబా సాహెబ్, గవర్నర్ ఓఎస్డీగా సిరిశెట్టి సంకీర్త్ నియమితులయ్యారు. సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా కాంతిలాల్ సుభాశ్, వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీగా శివం ఉపాధ్యాయ, భైంసా ఏఎస్పీగా అవినాశ్ కుమార్ను నియమిస్తూ సీఎస్ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. గత నెలలోనూ పలు జిల్లాలకు కొత్త ఎస్పీలు, పలుజోన్లకు డీసీపీలను బదిలీ చేసిన సంగతి తెలిసిందే.

## 4న ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు..

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జులై 4వ తేదీన ఢిల్లీ వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబుకు ఇదే తొలి ఢిల్లీ పర్యటన. సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో మ్రోడీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసే అవకాశ ముంది. ఏపీకి కేంద్రం నుంచి సాయంపై చర్చించనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ ను జులై 22న ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ఏపీకి తగిన రీతిలో కేటాయింపులు చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రం పెద్దలను కోరనున్నారు. విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు తదితర అంశాలు కూడా చంద్రబాబు ప్రస్తావించే అవకాశాలున్నాయి. ఇప్పటికే ఎన్డీయే భాగస్వామి నితీశ్ కుమార్ బీహార్ కు ప్రత్యేక హెూదా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో, ప్రధానితో చంద్రబాబు భేటీ ఆసక్తి కలిగిస్తోంది. ఏపీకి ప్రత్యేక హెూదా అంశం ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే.



## కవిత బెయిల్ పిటీషన్ కొట్టివేత..




**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ హైకోర్టులో నిరాశే మిగిలింది. కోర్టు ఆమెకు బెయిల్ను నిరాకరించింది.ఈడీ, సీబీఐ.. రెండు కేసుల్లోనూ ఆమె బెయిల్ పిటిషన్లను హైకోర్టు తిరస్కరించింది. ఈ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ కోరుతూ పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆమెకు కోర్టులో నిరాశే ఎదురైంది.

## పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం.. నాకు జీతం వద్దు.. దానికోసమే పనిచేస్తా?


2లో

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కేఎస్ శ్రీనివాసరాజు

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 : తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేఎస్ శ్రీనివాసరాజు నియమితులయ్యారు. మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారుగా ఆయన వ్యవహరించనున్నారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## మహాలక్ష్మిలకు ఇక స్మార్ట్ కార్డులు...

(మొదటి పేజీ తరువాయి)


చేయాలని ఆర్టీసీ అధికారులు చూస్తున్నారు. డిజిటల్ పేమెంట్ కోసం ఇంటెలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్ పేరుతో ఐటిమ్స్‌ను ప్రవేశ పెట్టింది. బండ్లగూడలోని బస్సులతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో దీన్ని 3 నెలలుగా అమలు చేస్తున్నారు. అక్కడ ప్రయోగం విజయవంతం కావడంతోపాటు వేరే సమస్యలు రాకపోవడం, చిల్లర బాధలు కూడా తీరడంతో తెలంగాణ వ్యాప్తంగా దీన్ని ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. ప్రయాణికుడి వద్ద నగదు లేకపోయినా కార్డు, ఫోన్‌పే, గూగుల్‌పే లాంటి పేమెంట్స్ యాప్ ద్వారా బస్సులో టికెట్ తీసుకోవచ్చు. ఇలా వస్తే ఇకపై చిల్లర సమస్య అనేదే ఉండదు.

## అమలులోకి కొత్త చట్టాలు.. తెలంగాణలో తొలి కేసు నమోదు




తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 : ఆదివారం అర్ధరాత్రి నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చిన కొత్త నేర, న్యాయ చట్టాల కింద తెలంగాణలో తొలి కేసు నమోదైంది. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్త చట్టాల ప్రకారం సెక్షన్ 281 బీఎన్ఎస్, ఎంవీ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ను డిజిటల్గా నమోదు చేశారు. దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్పీసీ), భారత సాక్ష్యాధార చట్టం స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్-ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్కు వెళ్లకుండానే ఆన్లైన్లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి ప్రవేశిస్తున్నాయి.

## తెలంగాణర ప్రజలకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి...



తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1: తెలంగాణ ప్రజలకు విద్యుత్ శాఖ కీలక ప్రకటన చేసింది. విద్యుత్ వినియోగదారులు ఇకపై ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా కరెంట్ బిల్లు కట్ట వద్దని విజ్ఞప్తి చేసింది. భారత రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్లయిన ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే, గూగుల్ పే, బ్యాంకుల ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు నిలిపివేసినట్లు ప్రకటించింది. ఈక్రమంలో నేటి నుంచి TGSPDCL వెబ్సైట్/మొబైల్ యాప్ ద్వారానే నెలవారీ కరెంట్ బిల్లులు చెల్లించాలని వినియోగదారులను కోరింది. రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద.. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగి స్తున్నవారికి కరెంట్ బిల్ జారీ చేసినా సరే.. వారు బిల్ కట్టా ల్సిన పనిలేదు. ఎవరైతే 200 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగిస్తున్నారో వాళ్లు మాత్రమే కరెంట్ బిల్లు చెల్లించాలంది.


# గ్రేటర్ హైదరాబాద్ విపత్తుల నిర్వహణకు కొత్త పేరు..

(మొదటి పేజీ తరువాయి)

తాగు నీటి పైపులైన్లు, విద్యుత్ సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వ్యవహారాల్లో ఈ విభాగం సేవలను అందిస్తుంది. అందుకు వీలుగా ఈ విభాగం పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది, విధులు, నిధుల కేటాయింపు, బాధ్యతలపై ముసాయిదా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని అధికారులను అప్రమత్తం చేశారు. హైదరాబాద్ సిటీలోని చారిత్రక ప్రాధాన్యం గల కట్టడాలు, శిథిలమైన నిర్మాణాల పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సిటీ లైబ్రరీ, చార్మినార్ సమీపంలోని ఆయుర్వేద హాస్పిటల్, నిజామియా అబ్జర్వేటరీ, గుడిమల్కాపూర్ కోనేరు లాంటి వివిధ చారిత్రక ప్రదేశాలపై జీహెచ్ఎంసీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించింది. వాటిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న వివిధ మార్గాలను అన్వేషించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో అనుసంధానం చేసేందుకు వీలైన వాటిని గుర్తించి, అందులోనే జోడించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జీహెచ్ఎంసీ విజిలెన్స్ విపత్తు నిర్వహణ కమిషనర్ ఏవీ రంగనాథ్, హైదరాబాద్ వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# వారెవ్వా.. సింగర్‌గా మారిన కేంద్ర మంత్రి బండి సంజయ్..

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1: రాజకీయాల్లో ఎప్పుడూ ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సింగర్‌గా మారారు. ఓ కార్యక్రమంలో పాట పాడి అదరగొట్టారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సిద్ధిపేటజిల్లా హుస్నాబాద్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. తానూ శిశుమందిర్ లోనే చదువుకున్నానంటూ తన అనుభవాలను చెప్పుకొచ్చారు. సంస్కృతి, సాంప్రదాయాలకు శిశు మందిర్ పాఠశాలలు కేరాఫ్ అడ్రస్‌గా మారాయన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను చిన్నాభిన్నం చేశాయన్నారు. భవిష్యత్ తరాలకు మంచి మార్గంలో బోధన అందించేందుకు శిశు మందిర్ విద్యా సంస్థలు దోహద పడతాయన్నారు. శిశుమందిర్ విద్యార్థిగా క్రమశిక్షణ, న్యాయం, ధర్మం కోసం పోరాడితే తనపై 109 కేసులు పెట్టారన్నారు. హిందూ ధర్మం, దేవుళ్లను హేళన చేసే పరిస్థితులు ప్రస్తుతం సమాజంలో కనిపిస్తున్నాయని బండి సంజయ్ ఆవేదన అందుకున్నారు. అలాంటివి చూస్తే తనకు ఓ పాట గుర్తుకు వస్తుందన్నారు. ఈ భూమి బిడ్డలం హిందువుల మందరం. .కష్టసుఖములలోన కలిసి మెలసుంటుంటే, బ్రతుకు సుఖమయ్యేనురా, బంగారు కలలన్ని పండేనురా' అనే పాటను పాడి వినిపించారు. దీంతో బండి సంజయ్ పాటకు అక్కడున్న వారంతా చప్పట్లతో ప్రశంసించారు. శిశు మందిరం పాఠశాలలో చదవడం తన అదృష్టమన్నారు బండి సంజయ్. ఈ స్థాయికి ఎదిగానంటే శిశుమందిర్ ఇచ్చిన సంస్కారమే అని చెప్పారు.



# నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి : కెటిఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 : తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగ యువకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ హక్కుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్‌ను పరామర్శించేందుకు వెళితే నిరుద్యోగ యువకులపై లాఠీఛార్జ్ చేయటమేమిటంటూ మండిపడ్డారు. ప్రజాపాలనలో పరామర్శించటం, నిరసన తెలిపే హక్కు కూడా లేదా..? అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఆక్షేపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే నిరుద్యోగులను తరుముతూ పోలీసులు లాఠీఛార్జ్ చేశారని ఒక ప్రకటనలో ఆరోపించారు. నిరుద్యోగ యువకుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్ పరామర్శించేందుకు వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ విద్యార్థి



విభాగం నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతినిధులకు కూడా పోలీసులు అడ్డుకుని మోతీలాల్ కలవకుండా అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వారికి సంఘీభావం తెలుపుతున్న యువకులు, ప్రతిపక్షాల నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ దమన నీతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నిరుద్యోగులు, యువకులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లను వెంటనే జారీ చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కెటిఆర్ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నిరుద్యోగులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పౌర సరఫరాల శాఖ అవినీతిపై ఉత్తమ్ సమాధానం చెప్పడం లేదు: ఏలేటి

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1 : కాంగ్రెస్ నాయకులు.. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దిల్లీలో తాకట్టు పెట్టారని బిజెపి ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. వైద్యానికి పెద్దపీట వేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తున్నారని హాగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత మీద కనికరం లేకుండా లాఠీ ఛార్జ్ చేయించారని.. రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పటి వరకు భర్తీ చేస్తారో ముఖ్యమంత్రి చెప్పాలని నిలదీశారు. హైదరాబాద్‌లోని పార్టీ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి.. పార్టీ ఫిరాయింపుల మీద స్పీకర్‌కు ఫిర్యాదు చేద్దామంటే అందుబాటులో ఉండటం లేదన్నారు. పౌర సరఫరాల శాఖ అవినీతిపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పడం లేదని చెప్పారు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ.. అతిపెద్ద కుంభకోణానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నీటి పారుదల, పౌర సరఫరాలశాఖలో జరుగుతున్న అవినీతిని ఆధారాలతో సహా త్వరలో బయటపెడు తామన్నారు. దానం నాగేందర్ మీద అనర్హత పిటిషన్ ఇస్తున్నామని మహేశ్వర్ రెడ్డి చెప్పారు.



## పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం.. నాకు జీతం వద్దు.. దానికోసమే పనిచేస్తా?



తొలి అక్షరం/పిఠాపురం,జులై 1 : పిఠాపురంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖలో ఎన్ని వేల కోట్ల అప్పులు ఉన్నాయో తెలియట్లేదని అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత జీతం తీసుకుని పనిచేద్దాం అనుకున్నా.. కానీ శాఖలో డబ్బులు లేకపోవడం, వేల కోట్ల అప్పులు చూసి జీతం తీసుకోకుండా ఎమ్మెల్యేగా పనిచేద్దా అని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. అప్పుల కారణంగా ఆఫీస్‌లో కొత్త ఫర్నిచర్, మరమ్మత్తులు కూడా తన కార్యాలయానికి చేయించలేదని తెలిపారు. ఇంతే కాకుండా తనకి కావాల్సిన ఫర్నీచర్ తానే తెచ్చుకుంటానని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసమే తాను పనిచేస్తానన్నారు. విజయయాత్రలు మాత్రమే చేయడానికి నేను సిద్ధంగా లేనని తెలాపారు. గెలిచినందుకు తనకి ఆనందం లేదని.. తన వంతుగా పనిచేసి ప్రజల మన్ననలు పొందితేనే తనకి ఆనందం కలుగుతుం దన్నారు. పిఠాపురాన్ని దేశంలోనే అగ్రగామిగా తయారుచేయాలన్నదే తన లక్ష్యం అని.. అందుకే నెపుణ్య శిక్షణ ఇచ్చి యువతలో నైపుణ్యాలను వెలికి తీస్తాన్నారు. పర్యావరణ పరక్షణకు అనుకూలంగా ఉండే పరిశ్రమలు ఇక్కడి రావాలని కోరారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాలకు వెళ్లే వారికి శిక్షణ ఇప్పించి పంపాలన్నారు. డబ్బులు వెనకేసుకోవాలనో, కొత్తగా పేరు రావాలనో తనకి ఆశ లేదన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- ప్రభుత్వ పాఠశాలల్లో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/కేసముద్రం,జూలై1:** ప్రభుత్వ పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో బాగంగా కేసముద్రం హై స్కూల్,ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్ అలాగే కల్వల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్,గూడూరు మండల్ సీతనగర్ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో పిల్లల తరగతి గదులు,చుట్టూ పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ మోడల్ స్కూల్స్ కాల్వలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠశాల పరిస్థితులను విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల క్లాస్ రూమ్స్ లు అలాగే టాయిలెట్స్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రస్తుతం వర్ష కాలంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గూడూరు సిహెచ్సిని విజిట్ చేశారు. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు కే సముద్రం తాసిల్దార్ దామోదర్,గూడూరు తాసిల్దార్ స్వాతి బిందు సంబంధిత అధికారులు ఉన్నారు.

## గండివిష్ణు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన పత్రిక విలేకరులు





**తొలి అక్షరం/మరిపెడ,జూలై1:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ కేంద్రమైన మరిపెడ పట్టణంలో టీవీ5 అధినేత బి.ఆర్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం టీవీ5 చైర్మన్ బీఆర్కె నాయుడు పుట్టినరోజు సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి, రోగులకు పండ్లు,బ్రెడ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గుగులోతు రవి, డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గండి విష్ణు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్, కోశాధికారి మారం అనంతరాములు, ముదిరాజ్ యువసేన జిల్లా కార్యదర్శి సూరబోయిన ప్రవీణ్ కుమార్,మహేందర్, బాష్పంగు సోమన్న,చింత వెంకన్న,బింగి రమేష్,ఉప్పల రమేష్,రెడ్డి,పాషా, గంధసిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పూస పల్లిలో వన సంరక్షణ కార్యక్రమం


**తొలి అక్షరం/కేసముద్రం,జూలై1:** కేసముద్రం మండలం తాళ్లపూస పల్లిలో వన సంరక్షణ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాల మేరకు మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాల మేరకు తాళ్లపూసపల్లి గ్రామములో చెట్లు పెట్టడం జరిగింది.ముఖ్యఅతిథి స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్య,కార్యదర్శి కోల దర్గయ్య,అంగనవాడి టీచర్లు, ఆశ వర్కర్లు,డాక్టర్స్,గ్రామ పెద్దలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,తాళ్ల పూస పెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నరేటి కొమరయ్య గౌడ్,ఉపాధ్యక్షులు బండారి సత్తయ్య,మాజీ సర్పంచ్ కందుకూరి దాసు,సీనియర్ నాయకులు పెట్టేరు వెంకన్న,కాలేరు వెంకన్న,రాచర్ల రాములు,సోషల్ మీడియా తాళ్లపూసపెల్లి కన్వీనర్ విలాసాగరం అనిల్, చెవు గాని ఉప్పలయ్య,నాగుల వెంకన్న,ఫీల్డ్ అసిస్టెంట్ గొడిశాల అనిల్,డీలర్ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పెళ్లిరోజు వేడుకలు

**- శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు - బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చంద్రయ్య ఆధ్వర్యంలో పెళ్లిరోజు వేడుకలు**





**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్1:** మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి పెళ్లిరోజు వేడుకలు ఇనుగుర్తిలో సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.తదనంతరం అంబేద్కర్ సెంటర్ నందు శ్రీ భవాని హోటల్ ప్రారంభించి, కేక్ కట్ చేయడం జరిగింది.పెళ్లిరోజు వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు సింగల్ విండో చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్,బీఆర్ఎస్ నేతలు గండు నాగన్న,రాజిరెడ్డి,వెంకన్న,మల్లపాక రమేష్, బురా రజిని,బూర రాజేష్,దార్ల భాస్కర్,గోపందాస్ కృష్ణ, పప్పుల శ్రీశైలం,గుగులోతు రవి,మల్లయ్య, నవీన్,రవీందర్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున్న స్కూల్ గుర్తింపుని రద్దు చేయాలి

**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కామగోని శ్రావణ్**

**- పిర్యాదు చేసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

**తొలి అక్షరం/కేసముద్రం,జులై1:** కేసముద్ర పట్టణ కేంద్రంలో ఉన్న ఒక్క ప్రైవేటు హైస్కూల్లో ప్రభుత్వం నియమనిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న స్కూల్ గుర్తింపుని రద్దు చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదుచేసిన అనంతరం డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ తెలిపారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ చెప్పకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిబిఎస్ఈ,టెక్నో కర్రీకులం పేరుతో వేల రూపాయల్లో పుస్తకాల ఫీజులు,స్కూల్ ఫీజులను వసులు చేస్తున్నారని ఆరోపించారు.గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి రక్తాన్ని త్రాగుతున్నారని వాపోయారు.అంగట్లో సరుకుగా విద్యను మార్చి,విద్యతో వ్యాపారం చేస్తునటువంటి ప్రైవేటు



విద్యాసంస్థల గుర్తింపుని రద్దు చేయాలని వారు సందర్భంగా కలెక్టర్ నీ కోరారు.అలాగే నిబంధనలను అతిక్రమిస్తూ నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ, డీఈవో కు పలుమార్లు విన్నవించుకున్న వారు స్పందించకపోవడం పై అనేక అనుమానాలు తావిస్తున్నాయని ధ్వజమెత్తారు.వెంటనే ఈ విషయంపై కలెక్టర్ జోక్యం చేసుకొని విద్యాశాఖ అధికారులపై అలాగే సదరు ప్రైవేటు విద్యాసంస్థ గుర్తింపుని రద్దు చేయాలని వారు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.

# గోశాల సంరక్షణనే ధ్యేయం

**- గోశాలపై ఆరోపణలు సరికాదు**

**- నిర్వాహక కమిటీ అధ్యక్షులు చక్రపాణి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై1:** గోశాల సంరక్షణనే తమ ధ్యేయమని నిర్వాహక కమిటీ అధ్యక్షులు చక్రపాణి అన్నారు.సోమవారం గోశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గోవుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు నిరంతరం చేపడుతుంటే కమిటీ సేవలను గుర్తించకుండా టురిస్టు లాగా వచ్చిన వ్యక్తి గోసలపై బుర్దచల్లడం సరికాదన్నారు.గోవులకు మేము రక్షణ కల్పించుకున్న గోశాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించిన,గోవులను ఎరగా చూపి ఎలాంటి వ్యాపారాలు చేసినట్లు సాక్షధరలను చూపిస్తే దానికి పూర్తి బాధ్యత్త వహిస్తామని వారు పేర్కొన్నారు. లేనియెడల ఆరోపణ చేసిన వ్యక్తి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని వారు సవాల్ విసిరారు.గోవులకు దాన కూడా సహాయం చేయలేని వ్యక్తి పగటివేషగాడిలాగా మాట్లాడుకుంటూ కన్నతల్లికి అన్నం పెట్టలేని వాడు పిన్నతల్లికి బంగారు గాజులు చెపిస్తాను అన్న చందంగా మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల



ట్రెజరర్ గోశా మచ్చ సురేష్, నిర్వహణ కమిటీ సభ్యులు చలువది సత్యనారాయణ తదిరులు పాల్గోన్నారు.


## విద్యార్థుల బోధన ఫీజులు ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతిపత్రం అందజేసిన బంధు మహేందర్**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై1:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బంధు మహేందర్ ఆధ్వర్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ.7వేల కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.బోధన ఫీజులు ఉపకార వెతనాల బకాయిలు నాలుగేళుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు.ఈ విద్యా సంవత్సరానికి గాను 7, వేల కోట్లకు చేరుకున్నాయి దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారిందని అన్నారు.ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు 1500 కోట్లకు పైగా బిల్లులకు సంబంధించిన టోకెన్లను అక్కడే ఉన్నాయి ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులో మార్చి 31 లోగా విడుదల చేయాల్సిన విడుదల చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామరాజు, యాకయ్య,వెంకన్న,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలేపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై1:** తొర్రూర్ మండలంలోని పోలేపల్లి గ్రామంలో అధికారులు గ్రామ ప్రజలతో కలిసి మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి గ్రామానికి చెందిన స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు.ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధింత శాకాల అధికారులు స్థానికులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల ఎంపీపీ చిన్న అంజయ్య,జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,కాంగ్రెస్ నాయకులు ఎల్ వెంకట్ నారాయణ గౌడ్,శ్యాంసుందర్ రెడ్డి,అంకుస్,తదితర ప్రజా ప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు,యువజన నాయకులు,మహిళ నాయకులు పాల్గొన్నారు.



# మహానంది జాతీయ పురస్కార అవార్డు అందుకున్న వనప్రేమికుడు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై1:** నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త,ప్రముఖ వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యను అతను చేస్తున్న సామాజిక సేవను ప్రభుత్వంతో పాటు ప్రజలు కుడా గుర్తించడంతో తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారి ఆహ్వానం అందడంతో వారిని జాతీయ పురస్కారమునకు ఎంపిక చేసి వారికి మహానంది జాతీయ పురస్కార అవార్డును ప్రధానం చేయడం జరిగింది.వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, నర్సంపేట టిపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, తాటిపర్తి నాగేంద్రమ్మ ప్రోత్సాహం సహాయ సహకారాలు అందించడంతో వారి సమక్షంలో మహానంది జాతీయ పురస్కార అవార్డును తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మానవాళికి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందించే మొక్కల పెంపకంను హాబి గా పెట్టుకుని గత కొన్ని సంవత్సరాల నుండి వేలాది మొక్కలను నెక్కొండ మండలంతో పాటుగా చుట్టు పక్కల మండలాల లో కూడా కొన్ని మొక్కలను నాటడం జరిగింది.అవి ఎదిగి వృక్షాలుగా మారినాయి.అందులో కొన్ని పూల మొక్కలు,పండ్ల మొక్కలు,నీడ నిచ్చే మొక్కలు ఉన్నాయి.మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ అధికారుల చేత,ప్రజా ప్రతినిధుల చేత మొక్కలు నాటి ప్రశంసలు పొంది నేటితరం యువకులకు ఆదర్శంగా నిలవడం జరిగింది.తాను నాటిన మొక్కలను సొంతగా కొనుగోలు చేసి నాటడం జరుగుతుంది.తనకు వచ్చిన దినసరి ఆదాయంలో కొంత మొక్కలకు ఖర్చు చేయడం జరుగుతుంది.కొన్ని సందర్భాలల్లో దాతలు కూడా మొక్కలను అందించడం జరిగింది.సమాజం నాకు ఏమి ఇచ్చిందని కాకుండా సమాజానికి నేను ఎంతో కొంత నా వంతు కృషిగా కొంత సామాజిక సేవ చేయాలని మొక్కలు నాటడంజీవిత లక్ష్యంగా ఎంచుకోవడం జరిగింది.మొక్కలు నాటడమే కాకుండా వాటిని పశువులు తినకుండా తగిన సంరక్షణగా ముళ్ళపొదలు నాటడం జరుగుతుంది.ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు కూడా పోసి సంరక్షణ చేయడం జరుగుతుంది.తను ఈసామాజిక సేవలో ముందుకు పోవడానికి ఎమ్మెల్యే మాధవరెడ్డి తోపాటు, రంజిత్ రెడ్డి,తాటిపర్తి నాగేంద్రమ్మ నన్ను యెల్లవేళలా వారి ఆత్మీయ బంధువుగా భావించి అన్ని విధాలుగా తనకు సహాయ సహకారాలు అందించి ప్రోత్సాహిం చేవారు. వారందరి ప్రోత్సహం ఉండడం వల్లనే నాకు ఎన్నో ఒడదుదొడుగులు వచ్చినా వాటిని అధికమించడానికి ఎంతో వారు చేయూతనిచ్చారు. వారి ప్రోత్సాహం వలెనేనాకు ఈ అవార్డు సొంతం అయ్యిందని సమ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. సమ్మయ్య చేస్తున్న ఈ సామాజిక సేవా నేటి తరం యువతకు ఎంతో మార్గదర్శనమని, ప్రతీ యొక్క వ్యక్తి సమ్మయ్యను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని, చెట్లను నాటి ప్రకృతిని సౌదర్యవంతంగా చేయాలనీ అలాగే సమ్మయ్య సాక్షాత్తు ఆదేవుడు ప్రసాదించిన ప్రకృతి పుత్రుడని అతనికున్న ఓర్పు,సహనం,ఎంతో గొప్పదని సమ్మయ్య ఇంకా వారి జీవితంలో ముందుకుపోయి అతను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని,జీవవైవిద్య అవార్డు,జై భీమ్ అంబేద్కర్ పురస్కర అవార్డు,గ్రీనిండియా ఛాలెంజ్ అవార్డు,సోషల్ వర్కర్ దశబ్ది ఉత్సావాల అవార్డుతో పాటు ఇప్పుడు మహానంది జాతీయ పురస్కార అవార్డును కైవసం చేసుకున్నారు. ఇంకా మరెన్నో అవార్డు లను సొంతం చేసుకోవాలని అలాగే అధిక మొత్తంలో మొక్కలను నాటి గిన్నిస్ బుక్లో నిలవాలని కొనియాడారు. నర్సంపేట టిపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, చల్లా శ్రీపాల్ రెడ్డి, రావుల మైపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధుపై సలహాలు సూచనలు

**- ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం - పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై 1:** నర్సింహులపేట మండలంలోని స్థానిక రైతు వేదిక కార్యాలయంలో రైతు బంధుపై సలహాలు.. సూచనల పై పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక జనరల్ బాడీ సమావేశంను సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతు భరోసా (రైతుబంధు)పై సంఘ రైతు సభ్యులు సాగుబడి చేయుచున్న భూములు, వ్యవసాయం చేస్తున్న భూములు మరియు దున్నిన భూమికే రైతు భరోసా (రైతు బంధు) ఇవ్వాలని, ఒక పంట దున్నీన, మరొక పంట ఖాళీగా ఉంచిన మొత్తం మీద దాదాపుగా రైతు భరోసా అమలు చేయుటకు సభ్యులందరూ అభిప్రాయాలు తెలియజేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ తెలిపారు.ఈ సమావేశములో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, సహకార శాఖకు సంబంధించిన అధికారులు, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, సందీప్, పాలకవర్గ సభ్యులు బాలు, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు కరిష్మా, మౌనిక, పి ఎ ఎస్ ఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


## వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**- నూతన సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి**

**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూలై1:** నల్లబెల్లి మండల కేంద్రంలోనికొండాపూర్ నుండి మురళీ నగర్ మరియు గణేష్ నగర్ లింక్ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కొండాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాకొండాపూర్ గ్రామంలో గల అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తా గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు వంటగది నిర్మాణం మరియు ప్రహరీ గోడ నిర్మిస్తాం తాగునీటి అవసరాలకు అనుగుణంగా ప్రతి ఇంటికి నీరు అందిస్తాం అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో పాల్గొనీ మొక్కలు నాటిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలను నాటనున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ మానవ మనుగడకు ముఖ్యం అని అన్నారు..ఈ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారుఅనంతరం గ్రామంలో కలియ తిరుగుతూ గ్రామస్తులు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు మంచినీటి సమస్య తీవ్రతరం ఉండడంతో తక్షణమే బోరు వేపించి గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారదదేవికి వినతిపత్రం





**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై1:** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంప్రైమరీ స్కూలును రక్షించాలని కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి ని కోరారు ఈ సందర్భంగా కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాషమీయా మాట్లాడుతూ.. ఉప్పరపల్లి గ్రామం లోని ప్రైమరీ స్కూల్లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా బడి భవనాలు పూర్తిగాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,వర్షం వస్తే బడి నిండానీరు నిలిచి విద్యార్థులు నడవడానికి ఇబ్బంది పడుతున్నారని వారు ,కలెక్టర్ సత్య శారదా దేవి కి వివరించారుఈ యొక్క సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదదేవి స్పందించి డీఈఓ స్థానిక విద్యాధికారులతో మాట్లాడి పాఠశాల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలతో పాఠశాలను అభివృద్ధిచేయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్, అడ్వైజర్ ఊడుగుల రాజు,ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సభ్యులు కాస రాకేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ 2005 చట్టం ద్వారా దరఖాస్తుకు సహకరించని సొసైటీ సీఈవో

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై1:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్ చెన్నారావుపేట వ్యసాయ సహకార సంఘం సొసైటీలో జరుగుతున్న అక్రమాల పై విచారణ కోరడం జరిగింది.అయితే గత కొన్ని సంవత్సరాలుగా పలు అక్రమాలు జరిగాయని పలువురు చెన్నారావుపేట సంఘం రైతుల ద్వారా తనకు తెలిసిందని రైతుల ప్రమేయం లేకుండా సంఘం నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యము గా వ్యవహరిస్తూ రైతులను మోసం చేస్తున్నారని అలాగే సహకార సంఘంలోని సొమ్మును తమ సొంతాల కు వాడుకుంటూ సంఘాన్ని ఇష్టారాజ్యంగా నడపడం జరుగుతుందని తెలియజేశారు.అయితే ఈ ఆరోపణల కారణంగా ప్రాథమిక వ్యవసాయ సంఘం రికార్డుల తనిఖీల కోసం ఆర్టిఐ2005 చట్టం ద్వారా పరిశీలనకొరకు దరఖాస్తు చేసుకోవడంతో ఈ పరిశీలన దరఖాస్తుకు డిసిఓ డిపార్ట్మెంట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ వరంగల్ సెక్షన్2/(జె)1 ప్రకారం రికార్డుల పరిశీలనకు అనుమతిని అధికారికంగా ఇవ్వడం జరిగింది.అయితే ఈ దరఖాస్తులు పరిశీలన కొరకు ఆర్టిఐ ద్వారా జూన్ 26వ తేదిన తనిఖీలకు సంబంధించిన అధికారిక పత్రం వచ్చినప్పటికీ ఇప్పటివరకు అనగా జూలై1 వరకు కూడా తనిఖీలకు సొసైటీ సీఈవో సహకరించకపోవడం తో సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయని అనేది వాస్తవమని అందువల్లే వారు సహకరించడం లేదని జక్కఅశోక్ యాదవ్ మాజీ ఎంపీపీ ఉన్నతాధి కారులకు పత్రిక ద్వారాతెలియజేయా లని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

## మా భూములకు పట్టాలు ఇయ్యండి




**తొలి అక్షరం/కేసముద్రం,జూలై1:** కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో 300 మంది రైతులకు పట్టాల మంజూరై మిగిలిన 400 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు రాక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వివరించి ఆ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.దీనిలో ఆ గ్రామ రైతులు కూడా వారి సమస్యలను విన్నవించడం జరిగింది.

## సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

**- హైవేల పేరుతో రోడ్లు వెడల్పు చేయకుండా కాలయాపన చేయొద్దు**




**తొలి అక్షరం/మిర్యాలగూడ,జూలై1:** సాగర్ రోడ్ హనుమాన్ పేట,అశోక్ నగర్ ఏరియా లో హైవే పేరుతో రోడ్లు వెడల్పు చేయకుండ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక హెూటల్స్,షాపుల వారు వాడిన వృధా నీరు రోడ్లు మీదకు చేరి వాహనాల రాకపోకలకు, ప్రజలకు చాలా ఇబ్బందిగా మారింది నేడు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి,ఇలియాస్,తలకొల శ్రీధర్ రెడ్డిలు పరిశీలించి సమస్యను చైర్మన్ వెంటనే ఎన్హెచ్ అధికారులకు,మున్సిపల్ డిఈ లకు వివరించి త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఉదయభాస్కర్,సలీమ్, గోవింద్ రెడ్డి,అమృత సత్యం లు పాల్గొన్నారు.

## ఫాం ఆయిల్ తోటల క్షేత్ర స్థాయి సందర్శన



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై1:** నెక్కొండ మండలోని రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వార్ధన్నపేట్, పర్వత గిరి,రాయపర్తి, నెక్కొండ మండలాలకు చెందిన రైతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట అశ్వారావుపేట లలో గల ఆయిల్ పామ్ తోటలలో సందర్శనకు తీసుకెళ్లడం జరిగింది.ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ ని కూడా సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో రైతులకు ఆయిల్ పామ్ సాగు,ప్రాసెసింగ్ గురించి కూడా వివరించడం జరిగింది. జిల్లా ఉద్యాన అధికారి ఆర్.శ్రీనివాసరావు,రామ్ చరణ్,ఆయిల్ ఇండస్ట్రీస్ కంపెనీ జిఎం సతీష్,డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు దేవరాజు,రిషి, ప్రణయ్,అఖిల్,రైతులు పాల్గొన్నారు.

## కనకదుర్గ కరి పాయింట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై 1:** ఇనుగుర్తి మండలంలో చందుల్ జ్యోతి కనకదుర్గ కరి పాయింట్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, దికొండ వెంకన్న,బేతమల చంద్రయ్య,గండు నాగన్న, పింగిలి శ్రీను,రాజిరెడ్డి రవి నాయక్,కృష్ణ,ప్రభాకర్, రజనీకాంత్,భాస్కర్,నవిన్,శ్రీశైలం,అమీర్,రమేష్, మల్లయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కంగ్రాట్స్.. ద్రవిడ్! మొత్తానికి సాధించావ్: గ్రేగ్ ఛాపెల్

టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలవడంపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం గ్రేగ్ ఛాపెల్ సంతోషం వ్యక్తం చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ప్రపంచకప్ అందుకోవడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పాడు.17 ఏళ్ల క్రితం ఇదే వెస్టిండీస్ గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్ 2007లో రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోని టీమిండియా గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది.పసికూన బంగ్లాదేశ్ చేతిలో ద్రవిడ్ సేన ఓటమిపాలైంది. ఆ జట్టుకు గ్రేగ్ ఛాపెల్ కోచ్‌గా వ్యవహరించాడు. ఈ ఓటమితోనే అతని వివాదాస్పద కోచింగ్ కెరీర్ ముగిసింది. భారత క్రికెట్ చరిత్రలోనే గ్రేగ్ ఛాపెల్ అత్యంత వివాదాస్పదమైన కోచ్‌గా నిలిచిపోయాడు.భారత జట్టును నాశనం చేయడానికే గ్రేగ్ ఛాపెల్ టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలు చేపట్టాడని అప్పట్లో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే జట్టులోని రాజకీయాలను ప్రశ్నించడంతో పాటు సీనియర్ ఆటగాళ్లను తప్పించి అపార నైపుణ్యం కలిగిన రాహుల్ ద్రవిడ్‌ను కెప్టెన్ చేయడాన్ని సహించలేకపోయారని కొందరు క్రికెట్ అభిమానులు ఇప్పటికీ చెప్పే మాట.రాహుల్ ద్రవిడ్‌కు సారథ్య బాధ్యతలు ఇవ్వడం నచ్చక కొందరు సీనియర్ ఆటగాళ్లు అతనికి సహకరించలేదని, దాంతో టీమిండియాకు ఘోర పరాజయాలు ఎదురయ్యాయని ఛాపెల్‌ను వెనకేసుకొచ్చేవారున్నారు.2007 వన్డే ప్రపంచకప్‌తో పాటు అంతకుముందు భారత్ వేదికగా జరిగిన 2006 ఛాంపియన్స్ ట్రోఫీలోనూ రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనే టీమిండియా గ్రూప్ దశలోనే వెనుదిరిగింది. ఈ పరాజయాలతో గ్రేగ్ ఛాపెల్‌పై బీసీసీఐ వేటు వేసింది. ఆ తర్వాత కొన్నేళ్లకే రాహుల్ ద్రవిడ్ జట్టుకు దూరమయ్యాడు.2011 వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్టులోనూ రాహుల్ ద్రవిడ్ లేడు.దాంతో ఐసీసీ టైటిల్



లేకుండానే రాహుల్ ద్రవిడ్ కెరీర్ ముగిసింది. అనంతరం టీమిండియా హెడ్ కోచ్‌గా కెరీర్ ప్రారంభించిన రాహుల్ ద్రవిడ్ ఎట్టకేలకు ప్రపంచకప్‌ను ముద్దాడాడు. 2023 ఛాంపియన్స్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్ 2023 టైటిళ్లు తృటిలో చేజారినా.. ప్రపంచకప్ గెలిచి తన ముచ్చట తీర్చుకున్నాడు.ఈ క్రమంలోనే రాహుల్ ద్రవిడ్‌కు గ్రేగ్ ఛాపెల్ అభినందనలు తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియా అభినందనలు. మరీ ముఖ్యంగా ఈ విజయంలో రాహుల్ ద్రవిడ్ భాగమవ్వడం నాకు సంతోషాన్నిచ్చింది. జట్టుతో తన ప్రయాణాన్ని రాహుల్ ద్రవిడ్ అద్భుతంగా ముగించాడు. కొన్నేళ్ల క్రితం మేం ఇద్దరం కలిసి ఈ విజయాన్ని అందుకోవాలని భావించాం. కానీ కుదరలేదు. మొత్తానికి రాహుల్ ద్రవిడ్ తన ముచ్చట తీర్చుకున్నాడు.'అని గ్రేగ్ ఛాపెల్ ఆసీస్ మీడియాతో అన్నాడు. గ్రేగ్ ఛాపెల్ సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడం అత్యంత వివాదాస్పదమైంది.

## అల్కారాజ్‌కు ముచ్చెమటలు.. మెద్వెదేవ్ ముందంజ



డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్ టోర్నీలో ముందంజ వేశాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో స్పెయిన్ స్టార్ అతికష్టమ్మీద గెలుపొందాడు.269వ ర్యాంకర్ మార్క్ లజల్ గత సీజన్ విజేతకు ముచ్చెమటలు పట్టించాడు. దాంతో, మ్యాచ్ ముగించేందుకు అల్కరాజ్ రెండు గంటల 23 నిమిషాలు పట్టింది.మరోవైపు ఫేవరెట్ డానిల్ మెద్వెదేవ్ సైతం రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. హెూరాహెూరీగా జరిగిన పోరులో 6–3, 6–4, 6–2 తేడాతో విజయం సాధించాడు. వెటరన్ ప్లేయర్ వావ్రింకా లేటు వయసులోనూ జోరు చూపిస్తూ తొలి రౌండ్ దాటాడు. చార్లెస్ బ్రూమ్‌పై 603, 7–5, 6–4తో జయభేరి మోగించాడు.ఫ్రెంచ్ ఓపెన్ రన్నరప్ జాస్మినె పవోలిని మహిళల సింగిల్స్‌లో బోణీ కొట్టింది. తొలిసారి వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ ఆడుతున్న ఈ ఇటలీ కెరటం సొరిబెస్ టొర్మోను చిత్తు చేసింది. మ్యాచ్ ఆసాంతం జోరు చూపిన జాస్మినె 7–5, 6–3తో గెలుపొంది రెండో రౌండ్‌లో అడుగు పెట్టింది.

## టీ ట్వంటీ కెప్టెన్‌గా హార్థిక్ పాండ్యా? హింట్ ఇచ్చిన జైషా

టీ ట్వంటీ వరల్డ్ కప్ గెలుపుతో భారత క్రికెటర్లు ఫుల్ జోష్ లో ఉన్నారు. ఈ మెగా టోర్నీతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా పొట్టి క్రికెట్ కు గుడ్ బై చెప్పేశారు.ప్రస్తుతం వీరి స్థానాలెను భర్తీ చేసేందుకు టీమిండియా మేనేజ్ మెంట్ సిద్ధమైంది. ప్రస్తుతం రోహిత్ శర్మ స్థానంలో టీ ట్వంటీ కెప్టెన్‌గా ఎవరిని నియమిస్తారనేది ఆసక్తికరంగా మారింది. తాజాగా దీనిపై బీసీసీఐ సెక్రటరీ జైషా హింట్ ఇచ్చారు. రోహిత్ స్థానంలో హార్థిక్ పాండ్యాను సారథిగా ఎంపిక చేస్తారా అనే ప్రశ్నకు ఆచితూచి స్పందించారు. కెప్టెన్ ఎవరనేది సెలక్టర్లు నిర్ణయిస్తారని చెప్పారు.సెలక్టర్లు నిర్ణయం తీసుకున్న తర్వాత అధికారికంగా ప్రకటిస్తామన్నారు. హార్థిక్ ను వరల్డ్ కప్ కు ఎంపిక చేసినప్పుడు చాలా మంది విమర్శలు చేశారని, అయితే తన ఆటతోనే అతనేంటో నిరూపించుకున్నాడని ప్రశంసించారు. కాగా రోహిత్ స్థానంలో టీ ట్వంటీ ఫార్మాట్ కు పాండ్యానే సెలక్టర్లు బెస్ట్ ఆప్షన్ గా భావిస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో తాత్కాలిక కెప్టెన్ గా వ్యవహరించిన పాండ్యా ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ ను తొలి సీజన్ లోనే ఛాంపియన్ గా నిలిపాడు.ఈ ఏడాది ట్రేడింగ్ ద్వారా ముంబై పాండ్యాను భారీ ధరకు దక్కించుకుని జట్టు పగ్గాలు అప్పగించింది. అయితే అనుకున్న రీతిలో హార్థిక్ జట్టును సక్సెస్ ఫుల్ గా లీడ్ చేయలేకపోయాడు. అయినప్పటకీ బీసీసీఐ సెలక్టర్లు ఫ్యూచర్ కెప్టెన్ గా అతని వైపే మొగ్గుచూపుతున్నట్టు సమాచారం. సూర్యకుమార్ , గిల్, పంత్ వంటి ప్లేయర్స్ ఉన్న హార్థిక్ కే అప్పగించే అవకాశముంది. ఇక వచ్చే వారం జరగనున్న జింబాబ్వే టూర్ కు మాత్రం శుభ్ మన్ గిల్ ను సారథిగా ఎంపిక చేశారు.





## పారిస్ డైమండ్ లీగ్‌కు నీరజ్ చోప్రా దూరం..!

ప్రపంచ ఛాంపియన్, భారత జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్‌కు ముందు కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇటీవల పావో నుర్మి గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన నీరజ్..త్వరలో జరుగబోయే పారిస్ డైమండ్ లీగ్‌లో పాల్గొనడం లేదు. సమాచారం మేరకు.. తొడ లోపలి కండరాల్లో సమస్య కారణంగా నీరజ్ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించున్నాడు. టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత భారత జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. గత నెలలో జరిగిన పావో నుర్మి గేమ్స్‌లో అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. ఒలింపిక్స్‌కు ముందు జరిగిన ఈ గేమ్స్‌లో నీరజ్ 85.97 మీటర్ల బెస్ట్ త్రోతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీలో నీరజ్ వెనుకబడినప్పటికీ మూడో ప్రయత్నంలో అద్భుతంగా పునరాగమనం చేసి చివరి వరకు ఆధిక్యాన్ని కొనసాగించడంలో సఫలమయ్యాడు.ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ.. త్రో వేసే సమయంలో కాలు గజ్జలు ఒత్తిడికి గురవుతాయని చెప్పాడు. భవిష్యత్‌లో టోర్నమెంట్‌లో ఆడాలనుకుంటున్నానని.. ప్రస్తుతం ఆరోగ్యమే ప్రధానమని భావించానన్నారు. అసౌకర్యంగా ఉంటేనే ఆపడం మంచిదని.. రిస్క్ తీసుకోనని చెప్పాడు. ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించే ముందు ప్రతి పోటీలో పాల్గొనాలని అనుకున్నానని.. ఇప్పుడు అనుభవంతో సరైన నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టానన్నాడు. ఫిన్‌లాండ్‌లో ప్రదర్శన బాగానే ఉందని.. అయితే మరింత సాధన చేయాల్సి ఉందన్నాడు. ఇదిలా ఉండగా.. ఈ నెల 26 నుంచి జరుగనున్న పారిస్‌లో ఒలింపిక్స్ జరుగనున్నాయి. భారత జట్టు ఆదివారం బయలుదేరనున్నది. ఈ క్రమంలో ప్యారిస్ వెళ్లే క్రీడాకారులకు వీడ్కోలు వేడుకను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మన్సుఖ్ మాండవీయ పాల్గొన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్యారిస్‌కు వెళ్లే క్రీడాకారులకు లాంఛనంగా వీడ్కోలు పలికి కిట్‌ను ఆవిష్కరించారు.

## ఆ అవార్డుకు కోహ్లీకి అనర్హుడు.. ఓడితే విలన్ అయ్యేవాడు: సంజయ్ మంజ్రేకర్

టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఇవ్వడాన్ని మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ తప్పుబట్టాడు.ఈ అవార్డుకు కోహ్లీ అనర్హుడని అభిప్రాయపడ్డాడు. అసలు ఈ మ్యాచ్ ఉత్కంఠగా మారడానికి కోహ్లీ జిడ్డు బ్యాటింగే కారణమని అభిప్రాయపడ్డాడు.అతని స్లో బ్యాటింగ్‌తోనే హార్దిక్ పాండ్యా వంటి బిగ్ హిట్టర్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం దక్కలేదన్నాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీని బౌలర్లే కాపాడారని తెలిపాడు. ఫైనల్లో టీమిండియా ఓడిపోయి ఉంటే విరాట్ కోహ్లీ తీవ్ర విమర్శలు ఎదుర్కొనేవాడని, విలన్‌లా చూసేవారని చెప్పుకొచ్చాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ కోహ్లీకి బదులు బౌలర్లకు ఇవ్వాల్సిందని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు.హాఫ్ సెంచరీతో..సౌతాఫ్రికాతో గత శనివారం(జూన్ 29) ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాప్–3 బ్యాటర్లు విఫలమైన వేళ అక్షర్ పటేల్‌తో కలిసి విరాట్ కోహ్లీ జట్టును ఆదుకున్నాడు. కాస్త నెమ్మదిగా ఆడిన కోహ్లీ 76 పరుగులతో జట్టుకు పోరాడే లక్ష్యాన్ని అందించాడు.క్రీజులో చివరి వరకు ఉండాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ఆదేశించడంతోనే కోహ్లీ అలా స్లోగా బ్యాటింగ్ చేశాడని మ్యాచ్ అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.బౌలర్లే గెలిపించారు..అయితే ఈ నిర్ణయాన్ని సంజయ్ మంజ్రేకర్ తప్పుబట్టాడు. 'టీమిండియా బ్యాటింగ్ బాగుంది. కానీ కోహ్లీ నెమ్మదైన బ్యాటింగ్ వల్లే టీమిండియా ఉత్కంఠ పరిస్థితులను ఎదుర్కొంది. బౌలర్లే అతన్ని కాపాడారు. నా అభిప్రాయం ప్రకారం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ బౌలర్‌కు ఇవ్వాల్సింది. ఎందుకంటే వాళ్లే టీమిండియాను గెలిపించారు.కోహ్లీ స్లో బ్యాటింగ్ కారణంగా బిగ్ హిట్టర్ అయిన హార్దిక్ పాండ్యాకు రెండు బంతులు మాత్రమే ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోతే విరాట్ కోహ్లీ తీవ్ర విమర్శలు ఎదుర్కొనేవాడు'అని జడేజా చెప్పుకొచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలను జింబాబ్వే మాజీ క్రికెటర్ ఆండీ ఫ్లవర్ తప్పుబట్టాడు. టీమిండియా నమోదు చేసిన 176 పరుగుల లక్ష్యం చాలా పెద్దదని చెప్పుకొచ్చాడు. కోహ్లీ రాణించకుంటే టీమిండియా ఆ స్కోర్ చేసేది కాదన్నాడు.



## 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'ను ప్రకటించిన ఐసిసి.. ఆరుగురు టీమ్ ఇండియా ఆటగాళ్లకు చోటు

టీం20 ప్రపంచ కప్ 2024 ముగియడంతో, ICC 11 మంది సభ్యులతో కూడిన ఉత్తమ జట్టును 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్' పేరుతో ప్రకటించింది. టోర్నీలో విజేతగా నిలిచిన భారత జట్టులోని ఆరుగురు ఆటగాళ్లు ఇందులో చోటు దక్కించుకున్నారు.ఐసీసీ ప్రకటించిన జట్టులో మొదటి పేరు రోహిత్ శర్మ కావడం విశేషం. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ కూడా చోటు దక్కించుకున్నారు. కానీ ఫైనల్ మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన కింగ్ విరాట్ కోహ్లీకి చోటు దక్కలేదు.ఐసీసీ ప్రకటించిన అత్యుత్తమ జట్టు ఇదే : రోహిత్ శర్మ, రహ్మనుల్లా గుర్బాజ్, నికోలస్ పూరన్, సూర్యకుమార్ యాదవ్, మార్కస్ స్టోయినిస్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రషీద్ ఖాన్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, ఫజల్హాక్ ఫరూకీ .టీం20 ప్రపంచ కప్ 2024లో, రోహిత్ శర్మ 156 స్ట్రైక్ రేట్‌తో 257 పరుగులు చేశాడు. రోహిత్ గత 18 నెలల్లో అద్భుతమైన క్రికెట్ ఆడాడు. మూడు ఐసీసీ టోర్నీల్లో టీం ఇండియా ఫైనల్స్‌కు చేరుకుంది. ఆఫ్ఘనిస్థాన్ ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 281 ??పరుగులతో ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆఫ్ఘనిస్థాన్




సెమీస్ ఫైనల్ కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐసిసి ప్రకటించిన జట్టులో వెస్టిండీస్ అత్యుత్తమ ఆటగాడు నికోలస్ పూరన్ , ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ మిడిల్ ఆర్డర్ ఆటగాళ్లు.ఫైనల్ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో రాణించలేకపోయినా.. అద్భుత క్యాచ్‌ని పట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పడంతో సూర్య కూడా చోటు దక్కించుకున్నాడు. టోర్నీలో అమెరికా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ జట్లపై రాణించాడు. టీమ్ ఇండియా ఆల్ రౌండర్లు హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ కూడా టాప్ 7 జాబితాలో ఉన్నారు.ఐసీసీ ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను స్పిన్నర్‌గా ఎంపిక చేసింది. ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్ , పేస్ త్రయం జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్ , ఫజల్‌హాక్ ఫరూఖీ. ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన దక్షిణాఫ్రికా పేసర్ అన్రిచ్ నార్జ్టే 12వ ఆటగాడిగా ఎంపికయ్యాడు.

## సూపర్ ఛాన్స్ కొట్టేసిన శామ్..!





తమిళ స్టార్ హీరో విజయ్ త్వరలోనే పాలిటిక్స్ లోకి రాబోతున్నారు. అంతలోపు కేవలం రెండు సినిమాలు మాత్రమే చేస్తానని చెప్పేశాడు. హెచ్ వినోద్ ప్రాజెక్ట్ తన చివరి ప్రాజెక్ట్‌గా చెప్పాడు.వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' షూటింగ్‌ను ఇటీవలే విజయ్ ముగించాడు. హెచ్.వినోత్ దర్శకత్వంలో తలపతి 69 వ సినిమా చేయబోతున్నాడు. సమంతను ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.సమంత ప్రస్తుతం యశోద, శాకుంతలం, ఖుషి రూపంలో వరుస బాక్సాఫీస్ వైఫల్యాలను ఎదుర్కొంది. ఈ సినిమాలో ఛాన్స్ దక్కడం అంటే సమంతకు భారీ అవకాశం దక్కినట్లే. అందుకే దళపతి 69లో విజయ్ సరసన సమంత జతకట్టనుంది. హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తునానc ఈ చిత్రానికి

## యూట్యూబర్‌తో మరాఠీ భామ నిశ్చితార్థం..



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి సునయన . రాజ రాజ చోరతోపాటు మీట్ క్యూట్ అంథాలజీ సిరిస్‌తో టాలీవుడ్ జనాల్లో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది.ఈ నాగ్‌పూర్ భామ పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన గాసిప్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ విషయమేంటనే కదా మీ డౌటు. ఈ బ్యూటీ నిశ్చితార్థం పూర్తయిందట. మరి కాబోయే భర్త ఎవరనుకుంటున్నారా..?సునయన దుబాయ్‌కు చెందిన యూట్యూబర్ ఖలీద్ అలీ అమేరితో ఎంగేజ్‌మెంట్ పూర్తి చేసుకుందని ఓ న్యూస్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. జూన్ 5న ఓ వ్యక్తి చేయి పట్టుకున్న మోనోక్రోమాటిక్ ఫొటోను షేర్ చేస్తూ లాక్ ఎమోజీని క్యాప్షన్‌గా పెట్టింది. ఇక మరోవైపు ఖలీద్ అలీ అమేరి కూడా ఇటీవలే ఓ అమ్మాయి డైమండ్ రింగ్ పెట్టుకున్న మోనోక్రొమాటిక్ స్టిల్‌ను పోస్ట్ చేశాడు.ఈ ఇద్దరు పోస్ట్ చేసిన రెండు ఫొటోలతో.. వీరిద్దరూ ఎంగేజ్‌మెంట్ జరుపుకున్నారని పరోక్షంగా క్లారిటీ ఇచ్చేశారంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు. మరి ఈ వార్తలపై సునయన ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి. సునయన చివరగా రిషి వెబ్‌సిరీస్‌లో కనిపించింది. తాజా టాక్ ప్రకారం ఖలీద్ తన మొదటి భార్యకు 2024 ఫిబ్రవరిలో విడాకులు ఇచ్చాడట.





# ఇండియా కప్ గెలవాలంటే.. దర్శన్ జైలుకెళ్లాల్సిందే!

రేణుక స్వామి అనే.. వ్యక్తి మర్డర్ కేస్‌లో పూర్తిగా ఇరుక్కున్న.. కన్నడ నటుడు దర్శన్ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారారు.అభిమానుల నుంచి సెలబ్రిటీల.. దాకా కొందరు దర్శన్ కి సపోర్ట్ చేస్తూ.. ముందుకు వస్తే మరి కొందరు మాత్రం ఆయన చేసింది చాలా దారుణం.. అంటూ విమర్శల వర్షం కనిపించారు. మరోవైపు ఈ ఏడాది టీం ఇండియా చాలాకాలం.. తర్వాత వరల్డ్ కప్ గెలిచిన సంగతి తెలిసిందే.అయితే నెటిజన్లు.. ఇప్పుడు దర్శన్ కి టీం ఇండియా వరల్డ్ కప్.. గెలవడానికి ఒక ఆసక్తికరమైన కనెక్షన్ ను గుర్తించారు. దర్శన్ జైలుకి వెళ్లడం.. ఇది మొదటిసారి కాదు. దర్శన్ జైలుకు వెళ్లిన ప్రతిసారి.. ఇండియా వరల్డ్ కప్ గెలుస్తూ వచ్చింది. దీంతో దర్శన్ జైల్లో.. ఉంటేనే ఇండియా గెలుస్తుంది అని చెబుతున్నారు. చాలామంది నెటిజన్లు.. ట్విట్టర్ ద్వారా దీనికి సంబంధించిన ఎన్నో మీమ్స్ షేర్ చేస్తూ దర్శన్ ని ట్రోల్ చేస్తున్నారు.మొదటిసారి దర్శన్ 2011లో జైలుకి వెళ్లారు. డొమెస్టిక్ వైలెన్స్ కేసులో తన సొంత భార్య విజయలక్ష్మి.. అతనిపై కేసు వేయగా దర్శన్ జైలు.. పాలయ్యారు. ఆ ఏడాది భారతదేశం భారీ విజయంతో వరల్డ్ కప్ గెలుచుకుంది. దాదాపు 30 ఏళ్ల తర్వాత.. 2011లో ఇండియా వరల్డ్ కప్ గెలుచుకుంది. క్రికెట్ అభిమానులకి అది మర్చిపోలేని సంవత్సరం.ఆ తర్వాత 2013లో కూడా దర్శన్.. జైలుకి వెళ్లారు. అప్పుడు కూడా టీం ఇండియా.. ఇంగ్లాండ్ కి వ్యతిరేకంగా ఆడిన ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది.ఈ ఏడాది మళ్ళీ దర్శన్ జైల్ కి వెళ్లిన.. సంగతి తెలిసిందే. టీం ఇండియా.. ఈ ఏడాది కూడా టీం 20 వరల్డ్ కప్ గెలుచుకుంది. దీంతో దర్శన్ జైల్లో ఉన్న.. ప్రతిసారి ఇండియా గెలుస్తుంది అంటూ.. చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. టీం ఇండియా విన్ అయినందుకు.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో పాటు అందరూ దర్శన్ ని కూడా పొగడాలి అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు.ఇక




ఈసారి దర్శన్ ఒక హత్య కేసులో.. జైలుకి వెళ్లారు. తన అభిమాని రేణుక స్వామి.. తన ప్రేయసి పవిత్ర గౌడ మీద అసభ్యకరమైన కామెంట్లు చేశాడని.. పగబట్టిన దర్శన్ రేణుక స్వామిని హత్య చేశారని.. పోలీసులు ఆయన్ని కస్టడీలోకి తీసుకున్నారు. కొంతమంది కిరాయి గూండాలని.. మాట్లాడి దర్శన్ రేణుక స్వామి మీద దాడి చేసి దారుణంగా హత్య చేశారని తెలుస్తోంది.

## తెలుగు సినిమా అనుకుంటే.. వరల్డ్ సినిమాను తీశారు: బ్రహ్మాజీ

ఇంటర్నెట్ డెస్క్: నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన 'కల్కి 2898 ఏడీ'పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇప్పటికే సినీ, రాజకీయ ప్రముఖులు ఈ చిత్రబృందాన్ని అభినందించగా తాజాగా మరికొందరు ఎక్స్‌లో పోస్టులు పెట్టారు.'వావ్' అంటూ బాలీవుడ్ స్టార్ హీరో అభిషేక్ బచ్చన్ 'కల్కి'ని ప్రశంసించారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నటుడు బ్రహ్మాజీ తనదైన శైలిలో నాగఅశ్విన్‌ను పొగిడారు. ఇటీవల నాగ్ అశ్విన్ చెప్పుల ఫొటో వైరలైన సంగతి తెలిసిందే. ఆ చెప్పులు తనకు ఇవ్వాలని బ్రహ్మాజీ కోరారు. ఇక ఈ పోస్టులకు నిర్మాణ సంస్థ రిప్లైలు పెడుతోంది.

### రికార్డులు సృష్టిస్తున్న 'కల్కి'.. రూ.500 కోట్ల క్లబ్‌లో చేరిక


'తెలుగు సినిమా అనుకుంటే.. వరల్డ్ సినిమాను తీశారు. నాగ్ అశ్విన్ గారు అరిగిపోయిన మీ చెప్పులు ఇస్తే ముద్దు పెట్టుకుంటాను. థ్యాంక్యూ ప్రియాంక దత్, స్వప్నదత్. మీ రిస్కులే మీకు శ్రీరామరక్ష' – బ్రహ్మాజీ'నా ఆల్‌టైమ్ ఫేవరెట్ సినిమాల లిస్ట్‌లో 'కల్కి' చేరింది. ఇది హాలీవుడ్ 'స్టార్‌వార్'కు భారత్ సమాధానం. ఇంత గొప్ప సినిమాను చూడడం ఆనందంగా ఉంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం ఆశ్చర్యపరిచేలా ఉంది. ప్రభాస్ అన్న సూపర్' – సందీప్ కిషన్'నాగ్ అశ్విన్ మీరు అన్ని ప్రశంసలకు అర్హులు. అద్భుతమైన కలలు కన్నందుకు, వాటికి జీవం పోస్తూ కొత్త ప్రపంచాన్ని సృష్టించినందుకు మీకు ధన్యవాదాలు. 'కల్కి' విజువల్ వండర్. అమితాబ్ బచ్చన్, ప్రభాస్ పర్‌ఫెక్ట్‌గా సరిపోయారు. చిత్రబృందానికి నా అభినందనలు' – సుధీర్‌బాబు






## లీక్ అయిన దేవర సీన్.. చూస్తే గూస్ బంప్స్ గ్యారంటీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం దేవర సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. జనతా గ్యారేజ్ లాంటి బ్లాక్ బస్టర్.. సినిమా తర్వాత ఎన్టీఆర్..కొరటాల శివ కాంబినేషన్లో ప్రేక్షకుల మందికి రాబోతున్న.. రెండవ సినిమా ఇది. కాబట్టి ఈ సినిమా పై కూడా భారీ అంచనాలు.. నెలకొన్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వి కపూర్ ఈ సినిమాతో.. తెలుగు ప్రేక్షకులకి పరిచయం కాబోతోంది.నిజానికి ఈ సినిమా సెప్టెంబర్ లో విడుదల కావాలి. కానీ చిత్ర బృందం సినిమాని.. త్వరగా పూర్తి చేసి ఆగస్టు 15న విడుదలకి సిద్ధం చేస్తోంది. ఈ సినిమాకి సంబంధించిన.. ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. తాజాగా ఇప్పుడు ఈ సినిమా.. నుంచి ఒక లీక్ అయిన వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.



## రకుల్‌ప్రీత్ మోటివేషన్.. నభా ప్రమోషన్.. రుహానీ శర్మ సెల్ఫీ!

తన కొత్త సినిమా 'డార్లింగ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఫొటోలకు పోజిచ్చింది నభా నటేశ్. ట్రెండీ డ్రెస్సులో అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ప్రియదర్శి సరసన ఆమె నటించిన 'డార్లింగ్' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.రుహానీశర్మ, శ్రద్ధాదాస్ తమ సెల్ఫీలు పోస్ట్ చేశారు.'మండే మోటివేషన్' అంటూ తన వ్యాయామానికి సంబంధించిన దృశ్యాలు పంచుకుంది రకుల్‌ప్రీత్ సింగ్. ఇలా మరికొందరు సినీ తారలు పంచుకున్న ఫొటోలు చూసేయండి..రకుల్